01ATP20F.qxd:01ATP20F.qxd 21/05/26 10:49 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 21 మే 2026 పేజీలు : 04

ఎమ్మెల్యే కందికుంట ప్రత్యేక చొరవతో..

దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం

- 260 కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కులు
- నిషేదిత జాబితా నుంచి ఇంటి స్థలాల ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

నిషేదిత జాబితా నుంచి తొలగింపు ఉత్తర్వులను లబ్దిదారులకు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే , సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 20 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు (అడపాల వీధిలో) వందలాది నిరుపేద కుటుంబాల దశాబ్దాల కాలం నాటి ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సెక్షన్ 22-ఎ (1)(బి) నిషేదితజాబితానుంచి తొలగింపు ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ ఎం.శ్యాం ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు ప్రజలకు అందజేశారు. బుధవారం ఆ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌లు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకచొరవతో ప్రజా సమస్యల పట్ల వారికున్న సానుకూల దృక్పథం ఫలితంగా సైదాపురం పరిధిలోని సర్వే నెంబర్ 224-1, 2లను ఇంటి స్థలాల సెక్షన్ 22-ఎ(1) నిషేదిత జాబితా నుంచి అధికారికంగా తొలగించడం జరిగిందన్నారు. ఈ భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు పన్ను రషీదులు, మున్సిపల్ రికార్డులు, విద్యుత్ కనెక్షన్ ఆధారాలు, ఇతర కీలకపత్రాలను సేకరించి సమగ్రంగా పరిశీలించారు. మొత్తం 260 మంది రికార్డులను నిషితంగా తనికీచేయగా ఆ కుటుంబాలు 1954 సంవత్సరం పూర్వం నుంచి ఇక్కడ హక్కులు పొంది నివాసం ఉంటున్నట్లు క్షేత్రస్థాయిలో నిర్ధారణ అయిందని, 10(1)ఖాతాలు, ఆర్‌హెచ్ రికార్డులు, మ్యూనివల్, ఎంకంబ్రెన్స్ (ఇసి) సర్టిఫికెట్లను పరిశీలించగా 1954కు ముందే ఈ ప్రాంతంలో క్రయ విక్రయాలు జరిగినట్లు వెల్లడైందని, ఈభూములు అసైన్డ్‌ల్యాండ్ (పిఓటి) చట్టం, సీలింగ్‌చట్టం, భూసేకరణచట్టం, రెవెన్యూ రికవరీ చట్టం కింద ప్రభుత్వ అవసరాల కొరకు ఎలాంటి స్వాధీనం చేసుకోలేదని, ఎలాంటి వివాదాస్పద కోర్టు కేసులు లేనట్లు విచారణలో స్పష్టమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 575 రెవెన్యూ శాఖ తేది 16-11-2018 నిబంధనల ప్రకారం 1954 పూర్వమే హక్కులు ఏర్పడి నివాస వినియోగంలో ఉన్న భూములను సెక్షన్-22(ఎ) నుంచి తొలగించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అడపాల వీధిలో మొత్తం 8.74 ఎకరాల విస్తీర్ణాన్ని నిషేదిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్, ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో దశాబ్దాల సమస్యను నేడు నెరవేరిన వేల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్‌కు వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. దశాబ్దాల సమస్య నెరవేరడంతో ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రెడ్డిశేఖర్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన ప్రజలు

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపిన ఎస్పీ సతీష్ కుమార్

- శ్రీ సత్య సాయి జిల్లాలో II మందిపై పిడి యాక్టు ప్రయోగం - రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- ఎన్జీవోలు, న్యాయవాదులతో కలిసి మహిళా సమస్యలపై దృష్టి

అనంతపురం, మే 20, (ప్రభాతవార్త బ్యూరో)

అసాంఘిక శక్తులను ఆట పట్టిస్తున్నారు. రౌడీ మూకాలను ఏరిపారేస్తున్నారు. మహిళలను వేధించే వారిని, గ్రామ కక్షీయ లో రెచ్చగొట్టే వారిని, బెదిరింపులకు దిగే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే పీడీ యాక్ట్ ను ప్రయోగించి కటకటాల వెనక్కి తోచేస్తున్నారు. ఇప్పటివరకు 11 మంది పై పీడీ యాక్ట్ ను ప్రయోగించి కఠిన చర్యలు తీసుకున్నారు.విధుల్లో చేరింది ఎనిమిది నెలలే అయినా రౌడీ మూకలు, అసాంఘిక శక్తుల పాలిట సింహ స్వప్నంలా తయారయ్యాడు. ఆయన ఎవరో కాదు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్. గతంలో మన్నెం జిల్లా అడిషనల్ ఎస్పీగా , కాకినాడ, గుంటూరు జిల్లా ఎస్పీగా పనిచేసి 2025 సెప్టెంబర్ నెలలో శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ సూపరిండెంట్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తక్కువ కాలంలోనే శ్రీ సత్యసాయి జిల్లాలో పోలీస్ శాఖ ప్రక్షాళన కు నడుం బిగించారు. పోలీస్ శాఖను వివిధ రూపాల్లో ప్రజలకు దగ్గర అయ్యేందుకు ప్రయత్నించడంతోపాటు అసాంఘిక శక్తులను కఠినంగా అణచివేసేందుకు గట్టి ప్రయత్నం చేశారు. ఆపరేషన్ పీస్ పేరుతో జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులతో కలిసి వివిధ నేరాలతో సంబంధం ఉన్న వారిని స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అయినా తమ పద్ధతులు మార్చుకొని వారిపై పీడీ యాక్ట్ ను కూడా ప్రయోగించి అలాంటి వారిపై భయాన్ని పుట్టిస్తున్నారు. వివిధ నేరాలతో సంబంధం ఉన్న పసుపులేటి రమేష్, దాల్మిల్ సూరి, మారుతి లాంటి వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించినట్లు సమాచారం. బైండోవర్ కేసులు కూడా నమోదు చేస్తున్నాను. భగవాన్ పుట్టపర్తి సాయిబాబా వల్ల పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా వర్ధిల్లుతోంది. ప్రశాంతకు మారుపేరుగా పుట్టపర్తి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలో శాంతి భద్రతలపైన ఎక్కువ దృష్టి పెట్టి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుల సమస్యలపై కూడా పోలీస్ శాఖ వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపట్టారు. ఉదాహరణకు వ్యవసాయ తోటలలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను, మోటార్లను పగలగొట్టి పాత నేరస్తులు కాపర్ వైర్లను అక్కడక్కడ దొంగలిస్తున్నారు. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు విద్యుత్ శాఖ అధికారులు మళ్లీ ట్రాన్స్ఫార్మర్లు వెంటనే బిగించాలంటే ఇబ్బంది అవుతుంది. తద్వారా పంటలు, పండ్ల తోటలు దెబ్బతిని రైతుల నష్టపోతారు. ఈ విషయాన్ని గమనించి ప్రత్యేక టీములు వేసి కదిరి, నల్లమడి ప్రాంతంలో ఏడు మందిని, బత్తలపల్లి, ధర్మవరం ప్రాంతంలో నలుగురిని కాపర్ వైర్ దొంగలించే వారిని అదుపులోకి తీసుకొని వారిపై చర్యలు తీసుకొని రైతులకు అండగా నిలబడ్డారు. వ్యవసాయ భూముల్లో ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైరు తీసుకెళ్తే ఎలా ఉంటుందో అన్నది తమదైన శైలిలో దొంగలకు గట్టిగా కౌన్సిలింగ్ ఇప్పించారు. ఈ విధంగా రైతులకు వివిధ సందర్భాల్లో అండగా నిలబడటమే కాకుండా శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళలు ఎదుర్కొంటు వివిధ సమస్యలపై గట్టిగా స్పందిస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచే విధంగా డీఎస్పీలు ఉన్న కేంద్రాల్లో మహిళా కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు . జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక వివిధ స్టేషన్ల లో మహిళల సమస్యలు ఎక్కువగా దృష్టి వచ్చాయి. దీంతో వివిధ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ చొర తీసుకొని ఆయా ప్రాంతాల్లోని ఎన్జీవోలు, ట్రైన్డ్ న్యాయవాదుల సహకారంతో మహిళా కౌన్సిలింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. డీఎస్పీ లు, సీఐ, మహిళా ఎస్ఐ లు కూడా చొరవ చూపుతున్నారు. కదిరి, పెనుగొండ, హిందూపురం, పుట్టపర్తి, ధర్మవరం లలో మహిళా కౌన్సిలింగ్ సెంటర్లు ఉన్నట్లు సమాచారం. డీఎస్పీలు చొరవ చూపిన ప్రాంతంలో ఈ సెంటర్లు బాగా నడుస్తున్నాయని తెలుస్తోంది. ఎన్జీవోలు కూడా ఈ సెంటర్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు కదిరి ప్రాంతంలో భానుజా నేతృత్వంలో ఉన్న రెడ్స్ అనే సంస్థ సభ్యులు మహిళా కౌన్సిలింగ్ సెంటర్లో మంచి సేవలు అందిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఈ విధంగా రైతులు, మహిళలు, వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి పోలీసింగ్ చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడం విశేషం. జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి గత నవంబర్లో జరిగిన సత్య సాయి జయంతి వేడుకలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి లు,ఎందరో వీఐపీలు వచ్చారు. ఇటీవల పుట్టపర్తి కేంద్రంగా యుద్ధ విమానాల పరికరాల పరిశ్రమకు, ఇతర పరిశ్రమలకు శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితర వీఐపీలు, కేంద్ర , రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భాల్లో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. పుట్టపర్తి లో రహదారులు వెడల్పుగా లేనందున పీఎం, సీఎం , తదితర వీఐపీల పర్యటనలు ఉన్నప్పుడు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తనదైన శైలిలో మోటార్ సైకిల్ పై కూడా వెళ్లి బందోబస్తు పర్యవేక్షించిన సందర్భాలు కూడా ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నారు. ఏది ఏమైనా తక్కువ కాలంలోనే జిల్లా ఎస్పీ పనితీరుపై ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం విశేషంగా చెప్పొచ్చు..

శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్

అనంతపురం రేంజ్ డిఐజి తో ఎస్పీ (ఫైల్ ఫోటో)

కర్నూల్ రౌడీలపై కఠిన చర్యలు తీసుకోవాలి...!

- ధర్మవరంలో మంత్రి అనుచరుల ఆగడాలు మితిమీరుతున్నాయ్...! - స్థానికులపై స్థానికేతరుల దాడి అమానుషం...! - ఇంకోసారి స్థానికులపై దాడికి పాల్పడితే ధర్మవరం పొలిమేర దాటేలా తరిమికొడతాం...! - న్యాయవాదిపై మంత్రి అనుచరుల దాడికి నిరసన...!

న్యాయవాదిపై దాడికి నిరసన తెలు పుతున్న గోనుగుంట్ల అనుచరులు, అఖిలపక్షం నాయకులు

ధర్మవరం,మే20,ప్రభాతవార్త

ధర్మవరంలో మంత్రి సత్యకుమార్యాదవ్ అనుచరుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని న్యాయవాది అంజన్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి, అ ఖిలపక్ష నాయకులు తుంపర్తిపరమేశ్ లు పేర్కొన్నారు. న్యాయవాదిపై దాడిని వ్యతిరేకిస్తూ స్థానిక కళాజ్యోతిసర్కిల్లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రి అనుచరుల అగడాలను నశించాల ంటూ నినదించారు. అనంతరం న్యాయవాది సోదరుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ... న్యాయవాది అంజన్ రెడ్డిపై ప్రభుత్వ ఆస్పత్రిలో వందలాది మంది జనం చూస్తుండగానే దాడిచేయడం తగదన్నారు. న్యాయవాదిపై దాడి చేస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ధర్మవరం ప్రజలు ఎంతో నమ్మి ఓటువేసి గెలిపిస్తే ఆయన ఇక్కడ కర్నూల్‌నుంచి రౌడీలను తెచ్చిపెట్టా రన్నారు. పట్టణంలో ఎవరైన ప్రశ్నించిన, సోషల్ మీడియాలో పోస్టులు చేసిన దాడులు చేస్తున్నారని ఆరోపించారు.గత 20ఏళ్లకు అంజన్‌రెడ్డి కుటుంబం బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలో పనిచేశామని అలాంటి వారిపై దాడిచేశారన్నారు. మంత్రిసత్యకుమార్ యాదవ్‌ను మదనపల్లిలో చర్లపల్లి నరసింహారెడ్డి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వద్దకు పనిచే యడానికి పంపితే అక్కడ ఆయనకే తెలియకుండా హనిట్రాప్ పేరుమీద బురిడీ కొట్టించడం జరిగిందని విమర్శించారు. అమా యకులైన బీజేపీ మహి ళలను హనిట్రాప్‌లో బదనాం చేయడంజరిగిందన్నారు., హనిట్రాప్ వ్యవహా రం పై సీబీసీఐడీ ద్వారా విచారణ జరిపించాలని డిమాం డ్ చేశారు. మంత్రి బినామి సంధిరెడ్డిశ్రీనివాసులు హనిట్రాప్ వ్యాహారంలో ప్రధాన సూత్రధారిగా వ్యవహరించిన విషయాన్ని గుర్తుకు చేశారు. ధర్మవరంలో కర్నూల్ రౌడీలను కంట్రోల్ చేయకపోతే ఇరవై ఏళ్లక్రితంఉన్న ప్యాక్షన్‌ను ప్రోత్సహిం చినవాడివి అవుతావని మంత్రికిగుర్తుకుచేశారు. ప్రశాంతంగాఉన్న ధర్మవరంలో ప్రస్తుతం అలజడి సృష్టిస్తూ దాడులుచేస్తూ భయాభ్రా ంతులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని యోజకవర్గ నాయకులు తుంపర్తి పరమేశ్ మాట్లాడుతూ... ధర్మవరం పట్టణానికి స్థానికేతరులు వచ్చి స్థానికులపై దౌర్జన్యాలు, దాడులు చేస్తే సహించేదిలేదన్నారు. ప్రస్తుతం స్థానికుల జోలికివస్తే పార్టీలకు అతీతం గా అందరం ఒకటై స్థానికేత రులను ధర్మవరం పొలిమేరలు దాటివరకే తరిమికొడతామని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా విమర్శిస్తే తప్పు ఏమిటనిప్రశ్నించారు. మంత్రి అనుచరులు ఎన్డీఏ కార్యాలయం ఎదుట లారీ నిలబడితే వారి నుండి రూ.40వేలు వసూళ్లు చేసింది వాస్తవం కాదా అని ఆరోపిస్తూ ప్రశ్నించారు. ఐసీడీఎస్‌లో రాసలీలలుతెలియదా అనిప్రశ్నించారు. ఈ నిరసనలో అఖిలపక్షం నాయకులు చిలకం సూర్య నారాయణరెడ్డి, బొడగలగిరిధర్, ముల్లా షెక్షా వలి, మేడాపురం వీరన్న,రాప్తాటిరాము, నారాయణస్వామి, గంధమనే నినారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లను మరింత సమర్థవంతంగా పెంచాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో జీఎస్టీ, వృత్తి పన్ను (ప్రొఫెషనల్ టాక్స్) వసూళ్లను మరింత సమర్థవంతంగా పెంచాలని, ఇందుకు ప్రభుత్వంలోని అన్ని శాఖలు వాణిజ్య పన్నుల శాఖ కు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు వాణిజ్య పన్నుల శాఖకు చెందిన ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో కలిసి "సెంట్రల్ కోఆర్డినేషన్ కమిటీ" ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సీజీఎస్టీ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం జిల్లాలో జీఎస్టీ రెవెన్యూను గణనీయంగా పెంచేందుకు జిల్లా స్థాయి అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో బకాయి ఉన్న ప్రొఫెషనల్ టాక్స్ వసూళ్లను వేగవంతం చేయాలని, కలెక్షన్ల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్లు కేవలం ఒక్క శాఖకే పరిమితం కాకుండా, ప్రభుత్వంలోని అన్ని విభాగాలు వాణిజ్య పన్నుల శాఖకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమీషనర్ (ఎఫ్ఎసి డిప్యూటీ కమీషనర్) స్వర్ణ లత, అసిస్టెంట్ కమీషనర్(పుట్టపర్తి సర్కిల్) ఎం.చందు, సహాయకమిషనర్(హిందూపూర్ సర్కిల్) వై.కృష్ణవేణి, డిప్యూటీ సహాయ కమీషనర్లు, గనులు శాఖ ఎడి అమీర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు

పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్

అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ మే 20 ప్రభాతవార్త

వివిధ శాఖల పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల ను వేగవంతం చేసి సకాలంలో వాటిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ . ఆనంద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్ అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ఇంజనీరింగ్ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, అంగన్వాడి భవన నిర్మాణాలు, మూత్రశాలల నిర్మాణం, తాగునీటి వసతి విద్యుత్తు సరఫరా తదితర ఏర్పాట్ల పనులు, గ్రామ సమైక్య భవనాల తదితర నిర్మాణపు పనుల్లో నాణ్యత కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పనులకు సంబంధించిన రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు. ఆయా చేసిన పనులకు సంబంధించిన ఫోటోలు సకాలంలో పంపించాలని ఆదేశించారు. కేజీబీవీ లలో జరుగుతున్న పనులు, హెచ్ ఎం ఎస్ ఎస్ ద్వారా జరుగుతున్న లైనింగ్ పనులు, హెల్త్ క్లినిక్ పనులను వేగవంతం చేయాలని పి.ఎం.శ్రీనిధులతో మంజూరు అయిన నిధులతో ఆయా పాఠశాలల్లో పెండింగ్ లేకుండా పనులన్నీ నిర్దేశిత సమయంలో గా పూర్తి చేయాలన్నారు. ఎంపీ నిధులతో చేపట్టిన ఆయా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని నాబార్డ్ సిఎస్ ఆర్ తదితర నిధులతో చేపట్టాల్సిన పనుల్లో కూడా పెండింగ్ లేకుండా టెండర్స్ పూర్తి చేసి కాంట్రాక్టర్లతో ఒప్పందం ప్రకారం పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్సీ సుబ్బారాయుడు,ఆర్ అండ్ బి ఎస్ సి మురళీకృష్ణ, మైనర్ ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథ్ రెడ్డి, సిపిఓ ఆశోక్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ రిజర్వాయర్ నిర్మాణానికి మోక్ష మెప్పుడు..

- దశాబ్దాలుగా రైతులు ఎదురుచూపులు - రిజర్వాయర్ రూపురేఖలు మారేనా.. - అన్నదాతల ఆశలు తీరేనా ..?

గత టిడిపి ప్రభుత్వంలో రిజర్వాయర్ సందర్శించి మ్యాపింగ్ ను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృశ్యం ,

గత వైసిపి హాయంలో రిజర్వాయర్ పరిశీలించిన మాజీ మంత్రి నరసే గౌడ్ తదితర అధికారుల దృశ్యం

రొళ్ల మే20(ప్రభాత వార్త):

అహర్నిశలు కష్టపడి సేద్యం చేసి జీవనం సాగించే అన్నదాతలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రొళ్ల మండలంలోని రత్నగిరి కొల్లాపూరి రిజర్వాయర్ నిర్మాణానికి నోచుకోకపోవడంతో రైతుల ఆశలన్నీ ఆడిఆశలు అవుతున్నాయి.పాలకులు మారిన ప్రభుత్వాలు మారి ఏళ్లుగడిచినా రిజర్వాయర్ అభివృద్ధి విషయమై పట్టించుకునే దిక్కులేక రైతుల ఆశలన్నీ ఆవిరి అవుతు న్నాయి.రిజర్వాయర్ ఏర్పాటు కోసం రొళ్ల మండల రైతులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మిస్తే రొళ్ల, ఆగలి మండలాలలో 80 ఎకరాలకు పైగా ప్రాంతం సస్యశ్యామలం కానుంది. ఈరిజర్వాయర్ నిర్మాణానికి మూడు ప్రధాన పార్టీలు శంకుస్థాపన చేశాయి.అయినప్పటికీ రిజర్వాయర్ మాత్రం నేటికీ నిర్మాణానికి నోచుకోలేదు ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే రిజర్వాయర్ అభివృద్ధి చేస్తామంటూ ఊకదంపు డు ఉపన్యాసాలతో ఊదరగొట్టే నేతలు ఉన్నంత కాలం రైతులకు కష్టాలు తప్పవు అన్న సంకేతాలు ప్రజల్లో వెలబడుతున్నాయి.

నిర్మాణానికి నోచుకోలేని కొల్లాపూరీ రిజర్వాయర్ దృశ్యం

మండలానికి జీవనాడిగా రిజర్వాయర్

మండలంలోని 10 పంచాయతీల్లో ఏట వర్షం పైనే ఆధారపడి వరి,వేరుశనగ,రాగి పత్తి ఎపట సాగు చేస్తారు.అయితే 90 శాతానికి పైగా ఇక్కడ వ్యవసాయం బోరు బావుల మీదా ఆధారపడి ఉంది. ముఖ్యంగా కొల్లాపూరీ రిజర్వాయర్ నిర్మించి నీటిని నింపితే మండల వ్యాప్తంగా నీటి కొరత అనే మాటే ఉండదు.ఎన్నికలకు ముందు కొల్లాపూరీ రిజర్వాయర్ అభివృద్ధి చేస్తామంటూ ఊకదంపుడు హామీలు ఇచ్చిన నేతలంతా అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇక్కడి రైతుల గోడు పట్టించుకొనే వారు లేరు.గత ఎన్నికల సమయంలో రిజర్వాయర్ నిర్మిస్తామని హడావుడి చేసిన ప్రస్తుతం రిజర్వాయర్ దుస్థితి పట్టించుకోవడం లేదు.దీంతో రిజర్వాయర్ అభివృద్ధి అనేది రైతులకు కలగానే మిగిలిపోయింది. ప్రతి యేటా వ్యవసాయ సీజన్లో ఎవరి పనులు వాళ్లు చేసు కుంటూ సాగునీటి కోసం రైతులు కుస్తీ పడ తారే తప్ప రిజర్వాయర్ అభివృద్ధి కోసం స్పందించే నాథుడే కరువ య్యాడు.చెరువును రిజర్వాయర్గా అభివృద్ధి చేస్తామంటూ ఎన్నికలకు ముందు హామీలిచ్చిన నేతలంతా ముఖం చాటేశారు.దీంతో రైతులకు ప్రతి ఏటా సాగు నీటి కష్టాలు తప్పడం లేదు.గత వైఎస్సార్సీపీ పాలకులుగా మాటలు చెప్పి ప్రాజెక్టును నిర్వీర్యం చేయమని,ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన పూర్తిచేసి చేతల్లో చూపిస్తామని కూటమి నేతలు చెప్పిన సందర్భాలు ఉన్నాయి.ఈ రిజర్వాయర్ వివాదం రానున్న ఎన్నికల్లో రాజకీయంగా ఏ పార్టీకి కలిసొస్తుందనే చర్చ ప్రజల్లో సర్వత్రా సాగుతోంది.

రాయదుర్గం మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధి చేస్తాం

టమోటా, కూరగాయలు పశువుల సంత మార్కెట్ లోకి తరలించేందుకు ప్రయత్నిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ హనుమంత్ రెడ్డి

రాయదుర్గం మే 20 ప్రభాతవార్త

రాయదుర్గం మార్కెట్ యార్డ్ ను మరింత అభివృద్ధి చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం స్థానిక మార్కెట్ యాడ్ కమిటీ సమావేశ భవనంలో చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బళ్లారి రోడ్ లో జరుగుతున్న సంత ను మార్కెట్ యార్డ్ లోకి తరలించేందుకు ప్రతిపాదించారు దీంతో పాటు ప్రత్యేకంగా టమోటా మార్కెట్, పశువుల సంత కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా సభ్యులు కొంతమంది సబ్సిడీ పథకాలను రైతులుకి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు 50 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఇందులో రైతులకు విశ్రాంతి భవనము తాగునీటి సౌకర్యం కమర్షియల్ భవనాలు నిర్మిస్తామన్నారు ప్రస్తుతం 49 లక్షలతో ఏడు షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు నిర్మిస్తున్నట్లు, ప్రతి సబ్సిడీ బ్రతకాన్ని రైతులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలో పంపేందుకు చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసులు సభ్యులు హనుమంతప్ప అంబాజీరావు లావణ్య చాంద్బాషా ఆనందో తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

డిమాండ్లు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులు

రాయదుర్గం మే 20 ప్రభాతవార్త

ఎన్ఎంయు ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 20, 21 తేదీల్లో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా బుధవారం రాయదుర్గం డిపో గ్యారేజ్ గేట్ వద్ద డిపో గేట్ మీటింగ్ నందు "డిమాండ్స్ డే" కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డిపో కార్యదర్శి హెచ్ తిప్పే స్వామి, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ నాగరాజు విద్యుత్తు బస్సులను ప్రభుత్వం ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేసి, ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలని స్త్రీ శక్తి బస్సుల్లో "జీరో" టికెట్లు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి, మిగతా ప్రయాణీకులకు టికెట్టు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,గతంలో మాదిరిగా ఆర్టీసీ సిబ్బందికి పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని, ఆర్టీసీలో కొత్తగా రెగ్యులర్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని, ప్రయాణీకులకు సరిపడా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని పిఆర్సి కమిటీని నియమించి, ఐఆర్ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ నాగరాజు రీజినల్ నాయకులు ఎంసిద్దేసిదేశ్వర్లు రవి నాయక్, డిపో ప్రెసిడెంట్ యు రామాంజనేయులు, డిపో చైర్మన్ కే ఎస్ వలి, సిసిఎస్ డెలిగేట్ నాగరాజు, ట్రెజరర్ ఎస్ ఎస్ ఎన్ ప్రసాద్, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు దూద్ పీరా, సతీష్ కుమార్, డిపో నాయకులు హెచ్ రమేష్, జయ ప్రకాష్, భీమన్న, ఎంగోవిందప్ప, జిఎంనఫీస్, కరిబసప్ప, మస్తాన్,గోపాల్,ఈనాగరాజు, యుఎల్ నారాయణ, హెచ్ రఘు,ముత్యాలన్న, మల్లికార్జున,విహారి, వంశీకృష్ణ,భాషిపాల్గొన్నారు.

అనంతలో 22, 23, 24 తేదీల్లో 'చతుర్వేద సమ్మేళనం'

-లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న అనంత బ్రాహ్మణ సేవా సంస్థ

ఉరవకొండ, మే 20 ప్రభాతవార్త

ఈనెల 22, 23, 24 తేదీల్లో అనంతపురంలోని సోములదొడ్డి అభయాంజినేయస్వామి ఆలయంలో అనంత బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం 'చతుర్వేద సమ్మేళనం' జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదిశంకర భగవత్ పాద పరంపరాగత మూలామ్నాయ కంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి, సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్నామన్నారు. అనంత బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా వేద సభలు వేదనాథ గురుకుల వ్యవస్థాపకులు, ఋగ్వేద సలక్షణ ఘనాపాఠి గోవింద ప్రకాశ భట్ సోమయాజి నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22న శుక్రవారం ఉదయం సంకల్పం, మహా గణపతి హోమం, చతుర్వేద పారాయణం, వేద పారాయణం, చతుర్వేద స్వస్తి కార్యక్రమాలు జరుగనున్నాయి. 23న శనివారం మహా మృత్యుంజయ హోమం, చతుర్వేద పారాయణం, వేద పారాయణం, దీక్షిత గోవింద ప్రకాశ భట్చే సంగీత కచేరి, ఉపన్యాస కార్యక్రమం జరుగనుంది. 24న ఆదివారం ఆదిత్యాది నవగ్రహ హోమం, ఘనాపాఠుల సన్మానం, వేద ఆశీర్వచనం కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

మెడికల్ షాపులు బంద్

మూసిన మెడికల్ దుకాణాలు

కనేకల్లు మే 20 ప్రభాతవార్త

ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన మెడికల్ షాపుల బంద్కు కణేకల్ లో విజయవంతంగా ముగిసింది. పట్టణంలోని దాదాపు అన్ని మెడికల్ షాపులు పూర్తిగా మూతపడటంతో బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచే మెడికల్ షాపులు తెరవకపోవడంతో అత్యవసర మందుల కోసం వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా షుగర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు మందుల కోసం పలుచోట్ల తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్లైన్లో వైద్యుల సూచనలు లేకుండానే మందుల విక్రయాలు జరుగుతున్నాయని, ఇది ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని మెడికల్ షాపుల నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ మందులు, గడువు ముగిసిన ఔషధాల సరఫరా జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఫార్మసీ నిర్వాహకులు మాట్లాడుతూ, చిన్న స్థాయి మెడికల్ షాపులు ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఆన్లైన్ విక్రయాల కారణంగా సంప్రదాయ ఔషధ వ్యాపారం దెబ్బతింటోందని, వేలాది మంది ఉపాధి ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు మండల కేంద్రాల్లో మెడికల్ షాపులు మూసివేయగా, ప్రజలు మందుల కోసం ఇబ్బందులు పడినట్లు సమాచారం. ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఔషధాల విక్రయాలపై ప్రభుత్వం కఠిన నియంత్రణలు తీసుకురావాలని మెడికల్ వ్యాపారులు డిమాండ్ చేశారు.

పురంలో రాగులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

క్వింటాలు మద్దతు ధర రూ. 4886

హిందూపురం మే 20 ప్రభాతవార్త

హాజరైన ఎమ్మెల్యే పి ఏ వీరయ్య

రాగి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించి క్వింటాలుకు రూ. 4,886 ధరను నిర్ణయించి కొనుగోలును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య వెల్లడించారు. హిందూపురం నియోజకవర్గం లో రైతులు వివిధ గ్రామాల్లో రాగులను పెద్ద ఎత్తున పండిస్తున్న క్రమంలో ఆయా గ్రామాలకు వెళ్లి అక్కడే రాగులను అధికారులు కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హిందూపురంలో రాగుల కొనుగోలు ప్రక్రియను హిందూపురం మండలం ఎం బీరేపల్లిగ్రామంలో బుధవారంప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరయ్యహాజరై లాంచనంగాకొనుగోలును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసేలా ఎమ్మెల్యే బాలయ్య చొరవ తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఒకే చోట కొనుగోలు చేయడం కాకుండా రాగులు ఎక్కువగా పండించే పంచాయతీ కేంద్రాల్లో అక్కడికే వెళ్లి కొనుగోలు ప్రక్రియను చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే వడ్డేర జాతి అభివృద్ధి సాధ్యం

విద్యార్థులతో వడ్డెర సంఘం నాయకులు

హిందూపురం టౌన్ మే 20 ప్రభాతవార్త

విద్యతోనే వడ్డెర జాతి అభివృద్ధి సాధ్యమని అఖిలభారత ఒడ్డె ఓబన్న సేవా సమితి వడియరాజులు ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలోని బాలయేసు కళాశాలలో అఖిలభారత ఒడ్డె ఓబన్న సేవా సమితి వడియరాజులు ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన వడ్డెర విద్యార్థిని విద్యార్థులకు వడ్డే ఓబన్న యువ ప్రతిభాపురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వడ్డేఓబన్న వారసులు బాల నరసింహులు హాజరై భవిష్యత్తులో వడ్డెరలు ఉన్నతంగా ఎదగాలని, భావితరానికి బాసటగా నిలవాలని మాట్లాడారు. వడ్డి సుధాకర్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి విద్యతోనే సాధ్యమని, మీ చదువుకోసం తమవంతుగా తగిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈసందర్భంగా వడియారాజులు ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, గౌరవాధ్యక్షులు అశ్వర్థప్ప మాట్లాడుతూ విద్య పట్ల విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,రవి, ఆంజనేయులు, శ్రీకాంత్, రాజు, వేణు, రామదాసు జిల్లా వ్యాప్తంగా ఉన్నత మార్కులు సాధించిన వడ్డెర విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలీసులపై నిందితుడు దాడి

భార్యను భర్త కొడుతుండగా అడ్డుకున్నందుకే..

హిందూపురం మే 20 ప్రభాతవార్త

భార్యాభర్తల ఘర్షణ జరుగుతుండగా అడ్డుకునేందుకు వెళ్లిన పోలీసులపైనే భర్త దాడి చేసిన సంఘటన హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లకుంట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తరచూ కొట్లాటలు, దాడులకు మారిన కొల్లకుంట గ్రామంలో భర్త వడ్డే శ్రీనివాసులు తన భార్యతో తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో మళ్లీ తనపై భర్త దాడి చేయడంతో ఆమె పోలీసులకు 100 నెంబర్ కు కాల్ చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు శివకుమార్, చంద్రనాయక్ రాత్రి 11 గంటల సమయంలో ఆ గ్రామానికి వెళ్లారు. అప్పుడు కూడా ఘర్షణ జరుగుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మద్యం మత్తులో ఉన్న శ్రీనివాసులు ఇద్దరు కానిస్టేబుల్ పై కూడా దాడి కి దిగాడు. తమపై దాడి సంఘటన పోలీసు ఉన్నతాధికారులకు కానిస్టేబుళ్లు అందించారు. బుధవారం ఉదయం ఆ గ్రామానికి పోలీసులు వెళ్లగా అప్పటికే నిందితుడు పరారయ్యాడు. అతని కోసం గాలించగా కర్ణాటక లోని మధుగిరి వెళ్లి దాక్కున్నాడని తెలుసుకొని అక్కడికి వెళ్లి పోలీసులు అరెస్ట్ చేసి హిందూపురం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నట్లు సీఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి

కనేకల్లు మే 20 ప్రభాతవార్త

కనేకల్లు మండలం హనకనహాలు గ్రామంలో బడి పిలుస్తోంది కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.ప్రభుత్వా బడుల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచడం లో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు మరియు అధికారుల ప్రోత్సాహంతో జిల్లాపరిషత్ పాఠశాల హనకనహాల్ గ్రామం లో ప్రధానోపాధ్యాయుడు వై.వేణుగోపాల్, ఎస్ఎంసి చైర్మన్ .లక్ష్మి ,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు నాగార్జున ,హనుమతరెడ్డి, మల్లికార్జున గ్రామస్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రూరల్ బ్యాంక్ అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ గత సంవత్సరం గణేష్ 586 మార్కులు,ఈ సంవత్సరం గీతారెడ్డి 575 మార్కులతో మండలం లో ప్రథమస్థానంలో నిలవడముకాక 90శాతం ఉత్తీర్ణత సాధించుటయు,గత 2 సంవత్సరాలు కూడా సైన్స్ ఫెయిర్ లో దక్షిణ భారత దేశ స్థాయిలో అవార్డ్ రావడం,ఈ సారి నేషనల్ లెవెల్ కు అర్హత సాధించి జూన్ 2026 లో పాల్గొను చుండుట,మరియు ఇండియా రష్యా పరస్పర సహకారం తో అంతరిక్ష పరిశోధన అనే అంశం పై జాతీయ స్థాయి పోస్టర్ పెయింటింగ్ లో ఢిల్లీలో ప్రథమ బహుమతి సాధించటం, గీతారెడ్డి అమ్మాయి ఉచితంగా ఢిల్లీ కు విమానంలో ప్రభుత్వ ఖర్చుతో వెళ్లి రావడము,క్రీడలలో నెట్ బాల్ మరియు జూడోలలో నేషనల్ పోటీలలో పాల్గొని మండల,జిల్లా ,రాష్ట్ర స్థాయిలో మనగ్రామము ఎంతో మంచిగుర్తింపువచ్చిందని ఆయన అన్నారు. ఇటువంటి పాఠశాలను విడచి వేరే ప్రైవేట్ పాఠశాలలో పిల్లల ఎందుకు చేర్చాలని ,మన పిల్లలను మన ప్రభుత్వ పాఠశాల లోనే చేరుద్దాం అనే ఆలోచనను తల్లిదండ్రులకు గ్రామపెద్దలు బాగా వివరంగా విశదీకరిస్తుండటంతో ప్రైవేట్ పాఠశాలలో పిల్లలను చదివిస్తున్న తల్లితండ్రులు పునరాలోచనలో పడి,ప్రభుత్వ బడి లో ఉచితంగా ఇంత మంచి విద్య లభిస్తుందని గ్రహించటంతో ,ప్రభుత్వ బడి వరాల గుడి అని ప్రభుత్వ బడిలో చేర్చడానికి సిద్ధమయ్యారని ఆయన ఆనందం వ్యక్తపరిచారు. బుధవారం 5 మంది విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్చడం చాలా సంతోషము కలిగించిందని ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్,ఉపాధ్యాయులు మునెయ్య, ప్రసాద్,నాగిరెడ్డి ,సరిత, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శారద,మంజుల ఈ కార్యక్రమం వారం అంతా జరుగుతుందని తెలుపుతూ ,సహకరిస్తున్న గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికి అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

లేపాక్షిలో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం

-స్థలాన్ని పరిశీలించిన టీటీడీ అధికారులు

లేపాక్షి, మే 20 ప్రభాతవార్త

స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన కల్యాణ మండపం పనులకు సంబంధించి బుధవారం కీలక పురోగతి లభించింది. టీటీడీ అధికారులు బుధవారం నిర్మాణ స్థలాన్ని సందర్శించి, కళ్యాణ మండపం నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ రూపకల్పనను సిద్ధం చేశారు. కల్యాణ మండపానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన అధికారులు, భవన నమూనా, భక్తులకు అవసరమైన వసతుల కల్పనపై స్థానిక నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు వీరయ్య, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టీడీపీ అధికార ప్రతినిధి ఆనంద్కుమార్, స్థానిక ముఖ్య నాయకులు, టీటీడీ సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కల్యాణ మండపం నిర్మాణ పనుల్లో కదలిక రావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాగుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

-క్వింటాలు మద్దతు ధర రూ.4,886

-కల్లూరులో రాగుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాగుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి, మే 20 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని కల్లూరు రైతు సేవా కేంద్రంలో రాగుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి నారాయణనాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహప్పలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రాగులు పండించిన రైతులు రైతు సేవా కేంద్రంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ద్వారా ఈ కొనుగోళ్లు జరుగుతాయన్నారు. గరిష్ఠంగా ఎకరాకు 18 క్వింటాళ్ల చొప్పున క్వింటాలుకు 4,886 రూపాయల మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి కృష్ణారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జిల్లాను ప్రగతి పథంలో నిలపాలి

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, మే 20, ప్రభాతవార్త

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లాను ప్రగతి పథంలో నెలపాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాలకు సంబంధించి ఏప్రిల్ నెలకు గాను స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఖిసఖి (ఎస్ ఏ ఎస్ ఏ) ప్రగతి ర్యాంకులను జిల్లా యంత్రాంగం వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాల ఆధారంగా ఈ ర్యాంకులు కేటాయించారు. 84 పాయింట్లతో మడకశిర, అమరాపురం మండలాలు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచాయి. రొల్లా (83 పాయింట్లు) తర్వాతి స్థానంలో ఉంది.కేవలం 65 పాయింట్లతో హిందూపురం జిల్లాలోనే చివరి స్థానంలో (32వ ర్యాంకు) నిలిచింది.జిల్లా మొత్తం 467 గ్రామ పంచాయతీల పరిధిలో సగటున 76 పాయింట్ల ప్రగతి నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఓడిఎఫ్ ప్లస్ 100 శాతం సాధించగా, ఇంటింటికీ చెత్త సేకరణ (డి 2డి) 59.62 శాతంగా నమోదైంది. వెనుకబడిన మండలాలు మరింత వేగంగా పనిచేయాలని అధికారులు ఆదేశించారు. బుధవారం అధికారులు ఈ పథకం పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహించారు.శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో మొత్తం 45,428 దరఖాస్తులు నమోదు కాగా, రికార్డు స్థాయిలో 45,407 దరఖాస్తులకు ఫీజిబిలిటీ అనుమతులు లభించాయి. కేవలం 21 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయి.ఇప్పటివరకు 13,356 మంది లబ్ధిదారులు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసం వెండార్లను ఎంచుకున్నారు. మిగిలిన వారు కూడా త్వరగా ఎంచుకునేలా అవగాహన కల్పించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 3,366 సౌర విద్యుత్ ప్రాజెక్టుల సంస్థాపన పూర్తయింది. అందులో 1,108 దరఖాస్తులకు సంబంధించి సబ్సిడీ మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయింది. తుది తనిఖీల్లో ఉన్న 243 దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికలు, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రతికూల (అడ్వర్స్) వార్తలపై జిల్లా అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యలపై వచ్చే వార్తలను నిర్లక్ష్యం చేయకుండా, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను మీడియాకు కూడా వివరించాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలగకుండా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు..

కొత్తచెరువు మే 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకులు ఐటిడిపి అసెంబ్లీ సెక్రటరీ తలారి సురేష్ బూత్ కన్వీనర్ మహేష్ బూతు కో కన్వీనర్ మదన్ మారుతి ఆనంద్ ప్రవీణ్ తదితరుల ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ 43 వ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు ఈ సందర్భంగా అభిమానులు జైఎన్టీఆర్ అంటూ ఆయనకు ప్రత్యేకపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి హుండీల ఆదాయం రూ.25.96 లక్షలు

-బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు

శ్రీవారి హుండీల కానుకల లెక్కింపును పరిశీలిస్తున్న ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జునప్రసాద్, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్బాబు

ఉరవకొండ, మే 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామివారి హుండీ కానుకల ద్వారా ఆలయానికి 25,96,507 రూపాయలు ఆదాయం సమకూరింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణఅధికారి సాకేరమేష్బాబు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి, దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో బుధవారం హుండీల తెరిచి ఆరుబయట లెక్కించారు. లక్ష్మినరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గత నెల 13వ తేదీ నుండి మే 20 వరకు 36 రోజులకుగాను భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించగా ఈఆదాయం సమకూరింది. అదేవిధంగా అన్నదాన సత్రంలోని హుండీను తెరిచి లెక్కించగా 1,109 రూపాయలు ఆదాయం సమకూరింది. కాగా గతఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాలు కేవలం 13 రోజులకే 15,85,888 రూపాయలు ఆదాయం సమకూరి ఉండటం విశేషం. హుండీ కానుకల లెక్కింపులో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మీనుగ రామకృష్ణ, చంద్రమౌళిస్వామి, మంగళ నారాయణప్ప, ధనుంజయ ఆచారి, గుంతకల్లు హనుమాన్ సేవా సంస్థ సభ్యులు, అనంతపురంకు చెందిన భవాని సేవా సమితి సభ్యులు, టీడీపీ నాయకులు మోపిడి గోవిందు, ఇంద్రావతి సుధాకర్, బొల్లినేని ఓబులేసు, కరుబ ఎర్రిస్వామి, దబ్బర మురళి, స్థానిక పోలీస్ అవుట్ పోస్టు, ఉరవకొండ పోలీస్ సిబ్బంది, కెనరా బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎల్ఎ లదే కీలక పాత్ర

వైసిపి ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి

హిందూపురం టౌన్ మే 20 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న వైసీపీ నేత వేణురెడ్డి

హాజరైన బిఎల్ఏలు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్ ఇదే కీలక పాత్ర అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం పెద్ద ఎత్తున పోలింగ్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జోనల్ కోఆర్డినేటర్ చల్లా మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ఓటర్ల పరిశీలన చేస్తూ, మన పార్టీకి చెందిన సానుభూతిపరుల ఓట్లు గల్లంత కాకుండా చూసే బాధ్యత బూత్ఏజెంట్లదే అనిఅన్నారు. అదేవిధంగా మన నియోజకవర్గం లో 253 పోలింగ్ బూత్లు ఉన్నాయని, ప్రతి బూత్ కు మన బిఎల్ఏ ఒకరు ఉంటారని, ఎన్నికల సీజన్ ప్రారంభమైందని అన్నారు. ఇప్పటి నుంచి బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలని, కూటమి నేతలు అక్రమంగా దొంగ ఓట్లు ఎక్కించుకోకుండా నిరోధించవలసిన బాధ్యత మీదే అని స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఓటర్ల నమోదు అక్రమ తంతుగా మారిందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు మున్సిపల్ మాజీ ప్రజాప్రతినిధులు వివిధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

రైతు పొలాల్లో భూగర్భ జలాలు పెంపుకు లక్ష్యం

డి.హిరేహాళ్ మే 20 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న టి డి సలీంభాష

ఉపాధి హామీ పథకంలో ఉపాధి హామీ కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తూ రైతుల పొలాల్లో భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగు

సమావేశము హాజరైన ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సిబ్బంది

దామని ఉపాధి హామీ పథకం పీడీ సలీంభాష పిలుపు నిచ్చారు. బుధవారం డి.హిరేహాళ్ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పీడీ ఏపిడి రాజారావు, ఎంపీడీవో దాస్ నాయక్ ల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఆ పథకం ఏపీవో రామకృష్ణ, క్షేత్రస్థాయి సహాయకులు, సిబ్బందికి ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని 16 పంచాయితీలలో ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉన్న ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించి ఉపాధి పనులు చేయించి రైతుల పొలాల్లో భూగర్భ జలాలు పెంపొందించేలా తోడ్పాటునందించాలని ఆయన సమావేశంలో సూచించారు. అధిక శాతం మంది కూలీలు ఉపాధి హామీ పనులకు వచ్చేలా అధికారులు, సిబ్బంది, క్షేత్ర సహాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి వంద శాతం పనులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో అధిక శాతం మంది పాల్గొనేల చర్యలు చేపట్టి జాబ్ కార్డు కలిగివున్న కూలీలకువంద రోజులు కూలి పనులు కల్పించాలని ఆయన తెలిపారు. రైతు పొలంలో భూగర్భజాల పెంపొందించాలా నీటి కుంటలు తవ్వకాలు జరిపి, చెక్ డ్యాంలు నిర్మించడం, చెక్ డ్యామ్లో పూడిక తీయడం లాంటి పనులు చేపట్టి వర్షం నీరు వృధా కాకుండ నిలవరించడం పిడి ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, బొమ్మనహాల ఏపీఓ లక్ష్మీకాంతభాయి,టి.ఎ.లు శోమనగౌడు, దేవమ్మ, గురుమూర్తి, ఉపాధి హామీ సిబ్బంది తిప్పేస్వామి, శివరాజ్, సిద్ధప్ప, నాగమణి, హిరణ్య తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ దేశవ్యాప్త ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోషియేషన్ నేతలు

మాట్లాడుతున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో
దేశవ్యాప్తంగా కమిటీ ఆఫ్ బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్స్ పిలుపుమేరకు బుధవారం బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఆఫీస్ వద్ద బిఎస్ఎన్ఎల్ డిఓటి పెన్షనర్లచే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతపూర్ జిల్లా నలుమూల నుండి హిందూపూర్, ధర్మవరం, గుంతకల్, ఇతర ప్రాంతాల నుండి కామ్రేడ్స్ పాల్గొన్నారు. బిఎస్ఎన్ఎల్‌లో రిటైర్ అయిన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం నుండి బిఎస్ఎన్ఎల్‌లో పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులుగా అక్టోబర్ 2000 సంవత్సరంలో రూపాంతరం చెందినప్పుడు 37ఏ అనే పెన్షన్ రూల్స్ సవరించి రిటైర్ అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లాగానే పెన్షన్, ఇండస్ట్రియల్ డిఏ కేంద్ర ప్రభుత్వ కన్సాల్డెడ్ ఫండ్ నుండి పెన్షన్ చెల్లించబడును అని హామీ ఇవ్వడం జరిగిం దన్నారు. తదానుగుణంగా 1.1.2007 నుండి పెన్షన్ రివిజన్ చేయడం జరిగిందన్నారు. మరి ఎప్పటి కప్పుడు కరువు బత్యం ఇండస్ట్రియల్ డిఏ ప్రకారం ఇవ్వడం జరుగుతూ వచ్చింది. కానీ 1.1.2017 పెన్షన్ రివిజన్ పెన్షనర్స్‌కు ఇవ్వలేదని వాపోయా రు. కానీ ఇండస్ట్రియల్ డిఏ ప్రకారం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి చెల్లించడం జరుగుతూ వచ్చింది. పెన్షన్ అసోసియేషన్లు పెన్షన్ రివిజన్ కొరకు న్యాయ స్థానం లో పోరాటం చేయడం జరుగుతుంది. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో కేసు గెలవడం జరిగిందని గుర్తు చేశారు. కాని కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లడం పెన్షన్ రివిజన్ చేయడం ఆలస్యం చేస్తోందని వాపోయారు. బిఎస్ఎన్ఎల్, డిఓటీ లు రిటైర్ అయిన పెన్షనర్స్ కి అన్యాయం జరుగుతోందని ఆల్ ఇండియా అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఏం.రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు. దీనికి తోడు 1.1.26 నుండి చెల్లించ వలసిన ఐడిఏ కరువు భత్యాన్ని, 1.1.2017 నుండి పెన్షన్ రెవిషన్ చేయకుండా బిఎస్ఎన్ఎల్ యొక్క నష్టాలతో ముడి పెట్టడానికి ప్రయత్నం చేస్తుంది. దీని మీద కమిటీ ఆఫ్ బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షనర్లు అసోసి యేషన్లు వ్యతిరేకి స్తూ 16.4.2026 పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వం 1.4.2026 నుంచి చెల్లిం చవలసిన ఇండస్ట్రియల్ డిఏ చెల్లించడానికి సన్నద్ధమైంది. కానీ 1.1.26 నుండి 31.3.2026 ఉండి చెల్లించవలసిన ఇండస్ట్రియల్ డిఏ గురించి మూడు నెలలు జాప్యము జరిగిన చెల్లించడానికి అవసరమైన ఉత్తర్వులు ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఈ విషయం మీద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో పెన్షన్ రివిజన్ కు సంబంధించి గాని, ఇండస్ట్రియల్ డిఏ పేమెంట్ గురించి గానీ బిఎస్ఎన్ఎల్ యొక్క లాభదా యకతో ముడి పెట్టకుండా మాకు 2000 సంవత్సరములో 37ఏ సవరించి ఇచ్చిన హామీ మేరకు బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షనర్లకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆల్ ఇండియా అసిస్టెంట్ కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.సుభాన్, జిల్లా కార్యదర్శి కే పద్మనాభ చారి, బ్రాంచ్ కార్యదర్శి పి.బాల రంగయ్య, శ్రీనివాసరెడ్డి, తిప్పన్న, ముత్యా లప్ప, సుధాకర్, ఏవి.రాజు, రాజేంద్రప్రసాద్ మొదలగువారు పాల్గొన్నారు.

విశేష సేవలు అందించిన వడ్డే వెంకటేశులుకు శ్రమశక్తి పురస్కారం ప్రదానం

శ్రమశక్తి పురస్కారం అందుకుంటు న్న దృశ్యం

అనంతపురం కల్చరల్, మే 20 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం విశేషంగా సేవలందించిన టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులుకు ఉత్తమ యాజమానుల పురస్కారాల ప్రధాన దినోత్సవం సందర్భంగా శ్రమశక్తి పురస్కారం-2026ను ఘనంగా ప్రదానం చేశారు. విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పురస్కార అవార్డు జ్ఞాపికను ముఖ్య అతిథికార్మిక శాఖ మంత్రి, వాసంశెట్టి సుభాష్, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన, ఇతర కార్మికుల సలహా కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, కార్మిక బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, శేషగిరి రావు (ఐఏఎస్), కార్మిక శాఖ కమీషనర్ గంధం చంద్రుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు, టిఎన్టియుసి ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్య త్తులో కూడా ఇదే స్ఫూర్తితో కార్మికులకు అండగా నిలవా లని ఆకాంక్షించారు. కార్యక్రమ ంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హెచ్‌డబ్ల్యుఓ సమీక్షా సమావేశం నిర్వహించిన డిడి

అనంతపురం న్యూటౌన్, మే 20 ప్రభాతవార్త
అనంతపురము జిల్లా బీసీ స్టడీ సర్కిల్లో, సాంఘిక సంక్షేమ శాఖ, బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి ఆధ్వర్యంలో సహాయ సం క్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో హెచ్‌డబ్ల్యుఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి మాట్లాడుతూ..వసతి గృహాల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, సమర్థత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ శాఖల వసతి గృహాలలో వసతి గృహ సంక్షేమ అధికారుల పని తీరు, ఆహార నాణ్యత, పరిశుభ్రమైన తాగునీటి కల్పన వంటి అంశాలపై ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్నందున, అధికారులు తమ విధులను పూర్తి బాధ్యతతో, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు.

హ్యాపీ బర్త్డే ఎన్టీఆర్ అన్న

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

నార్పల మే 20, ప్రభాతవార్త
నార్పల మండల కేంద్రంలోని స్థానిక క్రాసింగ్ సమీపంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు క్రాసింగ్ నుండి దుగుమర్రి రోడ్డు వరకు " హ్యాపీ బర్త్డే ఎన్టీఆర్ అన్న" అనే నినాదంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి దాదాపు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను ఒక పండుగలా జరుపుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అన్నదాన కార్యక్రమాలతోపాటు, మరి కొన్ని కార్యక్రమాలు విస్తృస్తాయి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయిప్రసాద్, దుర్గ ప్రసాద్, హర్ష వర్ధన్, నరసింహా, ఈషా, ఇస్మాయిల్, అనిల్, ఓంప్రకాష్, రాజేష్, రాకేష్, జగదీష్, రాఘవ, షేక్షా , బాలాంజీ, చరణ్, అమీర్, పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బహుజన ఆత్మగౌరవ సభ"కరపత్ర విడుదల

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 20 ప్రభాతవార్త
భారత్ బహుజన ఫ్రెంట్ వ్యవస్థాపద్యక్షులు ఆర్కే ఓబులేష్, ప్రధాన కార్యదర్శి సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో జూన్ 3వ తేదీ లలిత కళాపరిషత్‌లో జరగబోయే "బహుజన ఆత్మగౌరవ సభ".. కరపత్ర విడుదల కార్యక్రమం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బహుజన నాయకులు, వివిధ పార్టీల పెద్దలు, కుల సంఘాల నాయకుల ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో కరపత్ర విడుదల కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో వైసిపి సీఈసీ మెంబర్ మీసాల రంగన్న, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్ బిబిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే హరి, బికేస్ ఆనంద్ బిబిఎఫ్ అధికార ప్రతినిధి చామలూరు రాజగోపాల్, బిబిఎఫ్ అధికార ప్రతినిధి డాక్టర్ స్వామాట్ మధు, కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవాజ్, సూఫీ, ఆల్ ఇండియా బి.ఎస్.పి పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీరాములు, అపెక్స్ కన్స్ట్రక్షన్ అధినేత బీసీ నాయకులు బోయ తిరుపాల్ జై భీమ్ భరత్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శీన, ఎరుకల సంక్షేమ సంఘం ఉమామహేశ్వరి, దుర్గం సర్పంచ్ రామంజి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు శర్మాస్ వలి, ఐఎమ్ ఎమ్ వ్యవ స్థాపక అధ్యక్షులు భాష, బిబిఎఫ్ మహిళా అధ్యక్షు రాలు రమాదేవి, బుడగ జంగం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక న్న, రాయల సంఘం వ్యవస్థా పక అధ్యక్షురాలు అమిలి భాగ్యల క్ష్మి మత్స్యకారు నాయకులు వెంకట్ బిబిఎఫ్ జిల్లా నాయకులు తలారి శివయ్య, వడ్డెర మహాసేన జిల్లా అధ్యక్షులు కొండయ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షుడు జగన్, మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.

మందుల రేట్లను తగ్గించాలి

టిసి నారాయణరెడ్డి

అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో
మానవ సమాజంలో ఎక్కువ మంది డాక్టర్ల సలహా మేరకు మందులు టాబ్లెట్లు, ట్యూబులు మొదలగు మందులను నిత్యం వాడుతున్నారని, ప్రస్తుతం అవి విపరీతంగా పెరిగి పోవడం వల్ల వచ్చిన పింఛన్ డబ్బులు కూడా సరిపోని పరిస్థితులు ఏర్పడుతు న్నా యని రైతు నాయకులు టిసి నారాయణరెడ్డి పేర్కొ న్నారు. ప్రభుత్వం గత జనవరిలో జీఎస్టీ తగ్గించాం మందుల రేట్లు అమాంతంగా తగ్గిపోతాయని ప్రకటిఇంచింది. కాని ఏ మాత్రం మందుల రేట్లు తగ్గక మరింతగా పెంచి విక్రయిస్తున్నారు. జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ల ఆకస్మిక తనిఖీలు లేవు, వారు మాముల మత్తులో మునిగి తేలు చున్నారని మెడికల్ షాపులు పుట్ట గొడుగు లాగా పుట్టుకొస్తున్నాయి సెకండ్స్ మందులు విక్రయించుచున్నారు మానవ సమాజంతో చెలగాటం ఆడుచున్నా రు. వెంటనే జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేయాలనియు జిల్లా కలెక్టర్ కల్తీ మందుల మహమ్మారిపై ఉక్కు పాదం మోపాలని రైతు నాయకులు టీసీ నారాయణరెడ్డి కోరుచున్నారు.

కల్లూరులో భారీ వర్షం..రహదారులు జలమయం..

భారీ వర్షానికి జలమయమైన కల్లూరు రహదారి..

గార్లదిన్నె, మే 20,ప్రభాత వార్త : గార్లదిన్నె మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో గ్రామాల్లోని ప్రధాన రహదారులపై భారీగా నీరు నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటమునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నీరు వెళ్లక రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అవసరం లేకుండా బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వకండి ఎంపీపీ సునీత

సర్వసభ్యసమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ దాసరి సునీత

బుక్కరాయసముద్రం మే 20 ప్రభాతవార్త
మండలంలో ఎక్కడ తాగునీటి సమస్య రానివ్వకుండ తగు జాగ్రతలు తీసుకోవాలని ఎంపీపీ దాసరి సునీత సంబందిత అధికారులను ఆదేవించారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సాధారన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుగురించి చర్చించారు. ముందుగా మండల వ్యవసాయశాఖ పని గురించి సంబందిత మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లడుతూ వ్యవసాయానికి సంబందించి మిని ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు మంజూరు అయినవి అర్హత ఉన్న రైతులు దరఖాస్తుచేసుకోవాలని సూసించారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం రైతులకు ఆర్ధికంగా లాభదాయకమని వివరించారు. జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం వంటి పద్దతులు అనుసరించాలన్నారు. ఖరీఫ్ సాగుకు రైతులకు సబ్సిడి వేరుశనగ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ నాగేంద్ర మాట్లడుతూ వేసవి కాలంలో మండలంలో అక్కడక్కడ తాగునీటి సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కరించేందుకు తగుచర్యలు తీసుకుంటున్నాం అవసరమైన చోట కొత్తబోర్లు వేయించి పైపులైన్ ద్వారా తాగునీరు అందిస్తాం, నీళ్ళ పడనిచోట ట్యాంకర్లతో నీరు సరఫరాచేస్తామ న్నారు. అనంతరం మండల తహశీల్దార్ శ్రీధర్‌మార్తి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వే మండలంలో కొనసాగుతుంది మండల వ్యాప్తంగా 14 రెవెన్యూ గ్రామాల్లో 9 రెవెన్యూ గ్రామాల్లో పూర్తి చేయడం జరిగిం ది.ప్రస్తుతం రెండు గ్రామాల్లో భూసర్వే జరుగుతోంది భూ సర్వేలో రైతులకు ఎదురైయ్యే సమస్యల పై ఆయన సమావేశంలో అవగాహన కల్పించారు. ఇందులో చుక్కల భూములు గురించి వివరించారు. మండల వ్యాప్తంగా అర్హత ఉన్న వారికి నూతనంగా ఇంటి పట్టాలు, పొజీషన్ సట్ఫికెట్లు మంజూరు చేస్తామన్నారు. పశువైద్యదికారి మాట్లడుతు పాడిరైతులకు అందుబాటులో పశువుల దానా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటితోపాటు గడ్డి పెంచుకోవడానికి జొన్నలు సరఫరా చేస్తామన్నారు. అనంతరం వివిధ వాఖల పనితీరు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఇన్‌చార్జి ఎంపీడిఓ సదాశివ, హౌసింగ్ డిఇ రామ్మూర్తి, ఉద్యానశాఖ అధికారి శైలజ, తోపాటు వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు తదితిరులు పాల్గొన్నారు.

"కుర్చీలాట" పుస్తకాన్ని ఆవిష్కరించిన నల్లపల్లి విజయ్ భాస్కర్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, మే 20 ప్రభాతవార్త
యువ రచయిత విజయసింహ రచించిన కుర్చీలాట పుస్తకాన్ని గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ భా స్కర్ తన కార్యాలయంలో ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయ సింహ సమాజంలో యువకులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లను తన రచనలు, వీడియోల ద్వారా అందరి దృష్టికి తీసుకురావడం చాలా మంచి విషయమని అన్నారు. గతంలో కూడా "డ్రగ్స్ మాకొద్దు" అనేటువంటి అంశంపై ఒక మంచి సందేశాత్మక వీడియోని చిత్రీకరించి అందరి మన్ననలు పొందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎస్ఇఏ జిల్లా నాయకులు జోషికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ చొరవతో తాగునీరు సరఫరా

ట్యాకంర్లతో నీరు సరఫరా చేస్తున్న పంచాయితీ సిబ్బంది

బుక్కరాయసముద్రం మే 20 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గౌరయ్య చేను కొట్టాలు, న్యూఎస్సీ కాలని, ఇందిరమ్మకాలనీ, పూసలకాలనిలో గత కొద్దిరోజులనుండి తాగునీటి సమ స్య ఉందని బుదవారం ప్రజలు అధికారుల దృష్టికి తీసుకరా వడంతో సంబందిత అధికారులు స్థానిక శాసన సభ్యులు బండారు శ్రావణీశ్రీ దృష్టికి తీసుక పోగా ఎమ్మెల్యే బండారు శావణీశ్రీ ప్రత్యేక చొరవతీసుకొని అధికారుల తో మాట్లడి ప్రస్తుతం తాగునీటి కొరకు ప్రజలు ఇబ్బందులు పడకూడదని పైన తెలిపిన కాలనీలకు నీరు సరఫరాచేయాలని అధికారులను ఆదేశించారు, ప్రత్యేక అధికారి సదాశివ, పంచాయితీ సెక్రటరి పెద్దశ్రీనివా సులు ఆధ్వర్యంలో ట్యాంకర్లతో తాగునీరు సరఫా చేయడం జరిగిం ది..తాగునీటి శాశ్వతపరిష్కా రానికి వారంలోపు తగు ఏర్పాట్లుచేస్తామన్నారు.

CHANGE OF SURNAME
I, NAYAKANTI RAJYALAKSHMI (Old Surname) W/o KALVA MANOHAR R/o 28-3-314, 3rd Cross, Santhosh Nilayam, Sarada Nagar, Anantapur Engg., College, Anantapur, Ananthapuramu(D)-515002, AP, I Have changed my New Surname as **KALVA RAJYALAKSHMI**, Here after my name is known as **KALVA RAJYALAKSHMI** (NEW Surname) W/o KALVA MANOHAR.

CHANGE OF NAME
I, Noorjahan Koduru (Old Name) W/o. Kodur Khajapeer, Resident of D.No. 6-673, Azad nagar, Anantapur City, Anantapur District - 515 001, A.P. I have changed my name from Noorjahan Koduru (Old Name) to KODUR NOORJAHAN (New Name). Henceforth, my name being called as KODUR NOORJAHAN for all purposes.

CHANGE OF NAME
I, Khaza Pheer Koduru (Old Name) S/o. Kodur Madaar Saab, Resident of D.No. 6-673, Azad Nagar, Anantapur City, Anantapur District - 515 001, A.P. I have changed my name from Khaza Pheer Koduru (Old Name) to KODUR KHAJAPEER (New Name). Henceforth, my name being called as KODUR KHAJAPEER for all purposes.

జూనియర్ ఎన్టీఆర్ మాకు ఆదర్శం
- ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదినోత్సవ వేడుకలు
- టీం తారక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

.రక్తదాన శిభిరంలో టీం తారక్ ట్రస్ట్ సభ్యులు

పామిడి, మే 20 ప్రభాతవార్త
సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ మాకు ఆదర్శం అని ఆయన ఆశయాలకు అనుగుణంగా మేమంతా ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని టీం తారక్ ట్రస్ట్ అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ బొల్లు గోవర్ధన్‌రెడ్డి, సభ్యులు అర్జున్, అనీల్, మునీంద్ర, సైఫాజ్ పేర్కొన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి హరికృష్ణ ముద్దుబిడ్డ సినీరంగంలో ప్రత్యేక గుర్తింపును సాధించి తాత నందమూరి తారక రామరావు చరిత్రను ప్రపంచానికి చాటిచెబుతూ జాతీయస్థాయి ఉత్తమ నటుడుగా అవార్డును అందుకున్న జూనియర్ ఎన్టీఆర్ జన్మదినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించిన టీం తారక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం చైతన్య బ్లడ్ సెంటర్ వారు ఎద్దులపల్లి రోడ్డులో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ జూనియర్ ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటైన టీం తారక్ ట్రస్టు రెం డు తెలుగు రాష్ట్రాల్లోని అభిమా నులంతా అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో నిరుపేదలకు చేయూతను అందిస్తున్నారని తెలి పారు. అన్ని దానాల్లో రక్తదానం మిన్న అంటూ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూనే టీం తారక్ ట్రస్టును బలోపేతం చేస్తామని తెలియ జేశారు. రక్తదానం మహాపుణ్య కారం అన్నారు. ప్రతిఒక్కరూ సామాజిక దృక్పదాన్ని అలవ ర్చుకోవాని సూచించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అందువల్ల రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండని పిలుపు నిచ్చారు. శిబిరంలో 75 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటారు. ఈకార్యక్రమంలో చైతన్య బ్లడ్ సెంటర్ సిబ్బంది, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దేవర చెరువు సుందరీకరణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి౦ : సుందరీకరణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 20 ప్రభాతవార్త
కదిరి రూరల్ మండలంలోని దేవరచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అభివృద్ధి, సుందరీకరణ పార్కు పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి నాయకులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొన్న మహిళా క్రీడాకారులు

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు,భవిష్యత్ పోరాటాలపై సిఐటియు సమీక్ష

కార్మికులనుద్ధేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు నాగేంద్ర కుమార్, హాజరైన కార్మికులు

అనంతపురం మే20 ప్రభాతవార్త
మున్సిపల్ కార్మికుల సమస్యలు భవిష్యత్ పోరాటాల కార్యాచరణపై సిఐటియు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక రైతుబజార్ పార్కులో ఏర్పాటు చేసిన సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏటిఎం.నాగరాజు, నాగభూషణం, నగర అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, తిరుమలేసుతో పాటు ముఖ్యనాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు చాలిచాలని వేతనాలు ఇవ్వడం, అనారోగ్య భారీన పడుతున్న విధులు నిర్వర్తిస్తున్నా కూటమి ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడం, మృతి చెందిన కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించకపోవడం, రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు ఉపాధి కల్పించకపోగా నేడు ప్రవేటీకరణ పేరుతో వాహనాలను కాంట్రాక్టర్లకు కట్టబెట్టి నాయకులు సొమ్ము చేసుకునేలా జిఓలు తీసుకురావడం, లేబర్‌కోడ్ అమలు చేసి పనిభారం మోపడం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించే ధోరణి అవలంభిస్తున్న కూటమి ప్రభుత్వం స్పందించకుంటే త్వరలో ఆందోళనలు ఉధృతం చేసి, సమ్మెకు సమయాత్తం అవుతామని వారు హెచ్చరించారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి - శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ

అనంతపురం సిటీ, మే 20 ప్రభాతవార్త
క్రీడా కారులు రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటాలని శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ సూచించారు. శాప్ లీగ్ పోటీలలో భాగంగా బుధవారం వెయిట్ లిఫ్టింగ్ అండర్-17, అండర్-20 బాలుర బాలికల క్రీడా పోటీలను ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమానికి శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, డిఎస్‌డిఓ మంజుళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పోటీలను ప్రారంభించారు. క్రీడా కారుల ప్రతిభను గుర్తించేందుకు శాప్ లీగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. లీగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడా కారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నా రు. ఈ సందర్భంగా క్రీడాకా రు లు వివిధ విభాగాలలో ఉత్సా హ భరితంగా పాల్గొన్నా రు. ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎఫ్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివా సులు, లక్ష్మినారాయణ, శకుంతల, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గవిమఠ సంస్థానం, ఉరవకొండ, అనంతపురము జిల్లా
సీల్డ్ టెండర్ ప్రకటన 3
ఆర్.సి.నెం. 02/2025 తేది :21.05.2026
పై మఠమునకు 21.05.2026 నుండి 20.11.2026 వరకు అవసరమైన (1) అన్న ప్రసాద మరియు నైవేద్య సరుకులు, (2) పూలు, పూలమాలలు మరియు (3) వస్త్రముల సరఫరా కొరకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. ఆసక్తి కలవారు ఆయా పనికి సంబంధించిన టెండరు షెడ్యూల్ కొరకు రూ.500/-లు చెల్లించవలసి వుండును. సీల్డ్ టెండరు షెడ్యూల్ కొరకు తేది: 22.05.2026 నుండి 25.05.2026 వరకు దరఖాస్తు చేసుకొనవలెను. "దరఖాస్తు చేసుకొన్నవారికి మాత్రమే టెండరు షెడ్యూల్ జారీ చేయబడును". టెండరు షెడ్యూల్స్ జారీ చేయు తేది సమయం: 26.05.2026 కార్యాలయ పని వేళలలో. ధరలు కోట్ చేయబడిన టెండరు షెడ్యూల్స్ బాక్స్ నందు వేయవలసిన తేది / సమయం: 27.05.2026 ఉ॥ గం 11.00 నుండి మ॥ గం.1.00 వరకు. టెండరు బాక్స్ మూయు / క్లోజ్ చేయు తేది సమయం: 27.05.2026 మ॥ 1.00 గం.కు టెండరు బాక్స్ తెరచు తేది / సమయం: 27.05.2026 మ॥ గం.3.00కు. ఇతర వివరములకు సెల్ నెంబర్లు: 94910 00680, 94402 71660లను సంప్రదించగలరు.
సహాయ కమీషనరు / మేనేజరు (ఎఫ్.ఏ.సి)
శ్రీ గవిమఠ సంస్థానం, ఉరవకొండ (టౌన్), అనంతపురము (జిల్లా).

రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- జోనల్ కోఆర్డినేటర్‌గా ఎంపికైన నేపథ్యంలో మర్యాదపూర్వక భేటీ - పార్టీలో తాజా పరిస్థితుల గురించి చర్చించిన ఎమ్మెల్యే, కోఆర్డినేటర్ - శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సమర్థవంతంగా పని చేస్తుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, మే 20 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడైన రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డిని మూడు రోజుల క్రితం అధిష్టానం జోనల్ కోఆర్డినేటర్‌గా నియమించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇద్దరు నేతలు అర్బన్ నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. ఇటీవల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేశారని.. కార్యక్రమం బాగా నిర్వహించారని శ్రీనివాసరెడ్డి అన్నారు. భవిష్యత్‌లో కూడా అందరం ఐక్యంగా పని చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కైవసం చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. కడప జిల్లాలో ఎంతో ప్రతికూలమైన పరిస్థితుల్లో కూడా రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి బలంగా నిలబడ్డారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటూ విజయం సాధించడం సాధారణ విషయం కాదన్నారు. జిల్లా పరిస్థితుల గురించి ఆయనకు పూర్తి అవగాహన ఉందని.. ఆయన నాయకత్వంలో పార్టీ సమర్థవంతంగా పని చేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రైతుల పక్షపాతి చంద్రబాబు

- సౌత్‌కెనాల్ కాలువ అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగితే సహించను - మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 20 ప్రభాతవార్త

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని, తాడిపత్రి నియోజకవర్గంలో సౌత్‌కెనాల్ అభివృద్ధి కోసం 6.30 కోట్ల రూపాయలు నిధుల మంజూరు చేశారని ఆ పనుల్లో అవినీతి జరిగితే సహించబోనని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తనదైన శైలిలో హాట్ కామెంట్స్ చేశారు. స్థానిక నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుట్లూరు, యల్లనూరు మండలాల రైతులకు శుభవార్త చెబుతూ సౌత్‌కెనాల్ కాలువల అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 6.30 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. రైతుల కోసం విడుదల చేసిన నిధుల్లో ఎలాంటి అవినీతి, నిర్లక్ష్యం జరిగితే సహించబోమంటూ కాంట్రాక్టర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రైతుల కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. కాలువల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసిందని ఈ అవకాశాన్ని కాంట్రాక్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని స్పష్టం చేశారు. కాలువల పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఐఎస్ఓ సర్టిఫికెట్ ఉన్న మెటీరియల్స్ మాత్రమే ఉపయోగించాలని నాసిరకం సామాగ్రితో పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలను కూడా ఈ సందర్భంగా జె.సి గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో గేట్లు కొట్టుకుపోయి దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయిన ఘననను ప్రస్తావిస్తూ నాసిరకం పనులు, నిర్లక్ష్య ధోరణి వల్లే అలాంటి విషాదాలు చోటుచేసుకుంటాయన్నారు. ప్రజల ప్రాణా లతో చెలగాటం ఆడే వారిని వదిలిపెట్ట బోమన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్లు బాధ్యతాయుతంగా పనిచేయాల ని, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పనులు ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగినట్టుగా అవినీతి, కమీషన్ల కోసం పనులు చేసి తమకు చెడ్డపేరు తీసుకురావద్దని ఘాటుగా హెచ్చరించారు. మొత్తంగా సౌత్‌కెనాల్ కాలువల అభివృద్ధి పనులపై జె.సి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా, రైతు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

ఎస్సీల ఓట్లతో గెలిచి.. వారినే హతమార్చారు

- వైసీపీపై ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆగ్రహం

రామగిరి, మే 20 ప్రభాతవార్త

ఎస్సీల ఓట్లతో గెలిచి.. వారిపై దాడులు చేసి, హతమార్చిన దుర్మార్గపు పాలన గత ఐదేళ్లలో చూశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అన్నారు. వారు బుధవారం రామగిరి మండలం మాదాపురం ఎస్సీ కాలనీ వాసులతో సమావేశ మయ్యారు. గత ప్రభుత్వంలో జరిగిన వీధి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్ హత్యలను గుర్తు చేస్తూ.. వారికి ఈ రెండు హత్యలతో పాటు పలు దాడు లు, అత్యాచారాల గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, పూల నాగరాజు మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్సీ వద్ద డ్రైవర్‌గా పని చేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంని 2022లో ఇదే మే నెలలో హతమార్చారన్నారు. సదరు ఎమ్మెల్సీతో తలెత్తిన వివాదం కారణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేశారన్నారు. పైగా దానిని ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేశారన్నారు. అలాగే ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధాకర్‌ని కేవలం మాస్కులు లేవని అడిగిన కారణంతో వేధి స్తూ, గుండు గీయించి రోడ్లపై ఈడ్చుకుని వెం టాడి చనిపోయేలా చేశార న్నారు. కరోనా సమయంలో పీపీఈ కిట్లు, మాస్కు ల కొరత ఉందని చెప్పా రన్న ఉద్దేశ్యంతో సస్పెండ్ చేశారన్నారు. ఆత ర్వాత కూడా ఆయన్ని వేధించి అవమానించారన్నారు. ఆ మానసిక వేదనతోనే ఇదే మే నెలలో ఆయన చనిపోయారన్నారు. వైసీపీ పాలనలో ఎవరైనా ప్రశ్నిస్తే.. ఏం చేశా రన్న దానికి ఇదే నిదర్శనమన్నారు. కేవలం ఈ రెండు ఘటనలే కాకుండా ఎస్సీలపై అనేక దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు జరిగాయ న్నారు. ఎస్సీల ఓట్లతో గెలిచి.. వారిని ఎన్ని ఇబ్బందులు పెట్టారో నేటికీ మరువలే మన్నారు. అందుకే గత ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పారన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

శిల్పారామంలో హోటల్స్, వినోద భరితమైన ఆట వస్తువులు ఏర్పాటుకు ఆహ్వానం

-10 రోజుల్లోపు ఆసక్తి వున్నవాళ్లు సంప్రదించండి - కమిషనర్ ఎం.జస్వంతరావు

అనంతపురం, మే 20 ప్రభాతవార్త

నగర శివారులో వున్న శిల్పారామం (నేషనల్ పార్కు)లో ప్రముఖ హోటల్స్, వినోద భరితమైన ఆట వస్తువులు ఏర్పాటు చేయుటకు ఆసక్తి వున్న వ్యక్తులు, సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కెఎఫ్‌సి, ఎంసిడొనాల్డ్స్, పిజా వంటి పెద్ద సంస్థలతో పాటు ఇతర ప్రముఖ తినుబండారాలు ఏర్పాటు చేయుటకు ప్రవేటు వ్యక్తులు, ప్రముఖ సంస్థలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి వున్న వాళ్లు నేటి నుంచి జూన్ 1వ తేదీ (10రోజులు) లోపు నగరపాలక సంస్థ/ శిల్పారామం ఏఓ కార్యాలయంలో సంప్రదించి స్థ కేటాయింపుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ నియమనిబంధనల అనుసరించి తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆసక్తి వున్నవారు సంబంధించిన సమాచారంను సెల్ నెం: 99894 53188 లేదా 88866 52040లకు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ జస్వంతరావు

దళిత ద్రోహి జగన్ రెడ్డి - కూటమితోనే దళితులకు అభివృద్ధి

- టిడిపి జిల్లా అధ్యక్షుడు, పూల నాగరాజు, ఎమ్మెల్యే బండారు శ్రావణి

అనంతపురం క్రైమ్ మే 20, ప్రభాతవార్త

దళిత ద్రోహి జగన్ రెడ్డి అని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడ్డారన్నారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులతో కలిసి పూల నాగరాజు మంగళవారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు, బండారు శ్రావణి మాట్లాడుతూ జగన్ రెడ్డి నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి దళితుల గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో 220 మంది దళితులను దారుణంగా హతమార్చారన్నారు. జగన్ రెడ్డి చేసిన తన ఐదేళ్ల పాలనలో 637 మంది దళిత మహిళలపై అత్యాచారాలు జరిగాయని, 56,981 మంది దళితులపై దాడులు జరిగాయని, 11,000 వేల ఎకరాల దళిత భూములను బలవంతంగా లాక్కున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే సాక్ష్యాలని పేర్కొన్నారు. జగన్ పాలనలో దళితులపై దా డులు, దౌర్జన్యాలు విపరీతం గా పెరిగాయని స్వయంగా రాజ్య సభలో కేంద్రం లెక్కలతో సహా వివరిం చిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధు లు రూ.27,000కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.5,000 కోట్లు మొత్తం రూ.33వేల కోట్లను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారన్నారు. దీంతో లక్షలాదిమంది దళిత సోదరులు కోట్లాది రూపాయల బ్యాంకు సబ్సిడీ లోన్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. ప్రజలు ఎన్నికల్లో వైసిపికి కేవలం 11 సీట్లకు పరిమితం చేసి శిక్షించినా జగన్ తీరు మారలే దన్నారు. 2029లో కూతమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీ ఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు సాకే లక్ష్మీనరసింహ, వన్నూరప్ప, భూలక్ష్మి, సుధీర్, శివ, వెంకటసుబ్బన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వైసీపీ బలోపేతం కోసం శాయ శక్తులా కృషి చేస్తా

రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం జగన్ తోనేసాధ్యం - కూటమిపాలన లో వ్యవస్థలన్నీ నిర్వీర్యం వైసీపీ రాష్ట్ర యువజన నాయకులు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి

తాడిమర్రి మే 20 (ప్రభాతవార్త)

వైసీపీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేం తవరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాడుదామని రాష్ట్ర యువజన నాయకులు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి పిలుపుని చ్చారు. వైసీపీ రాష్ట్ర కమిటీలో స్థానం పొందిన తరువాత మొదటిసారిగా తాడిమర్రికి చేరుకున్న మనోజ్ కుమార్ రెడ్డికి ఆయన తండ్రి వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీనాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పుల వాయిద్యాల నడుమ బాణసంచా పేలుస్తూ స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయ వద్ద నుండి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిపాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, అరెస్టులు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శిం చారు. వచ్చేఎన్నికల్లో కూటమిపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకం గౌరవంతో అప్పగించిన పదవికి తగిన న్యాయం చేస్తానని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తల సహాయ సహకారాలతో వైసీపీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మనోజ్ కుమార్ రెడ్డికి భారీ సంఖ్యలో స్వాగతం పలు కుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

తండ్రి తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న మనోజ్ కుమార్ రెడ్డి

ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో గ్రామాలకు ఆర్టీసీ బస్సులు

- కార్యక్రమంలో పాల్గొన్న రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఆర్.ఎం

రామగిరి, మే 20 ప్రభాతవార్త

గ్రామం పుట్టినప్పటి నుంచి అసలు ఆర్టీసీ బస్సే చూడని గ్రామానికి ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో ఆర్టీసీ బస్సు వచ్చింది. మరో గ్రామానికి రద్దైన ఆర్టీసీ సర్వీస్ పునరుద్ధరించారు. రాప్తాడు నియోజ కవర్గం కనగానపల్లి మండలం పాతపాళ్యం గ్రామానికి ఇంతవరకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సు సౌకర్యమే లేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్, ఆర్.ఎం దృష్టికి తీసుకెళ్లగా కొత్తగా సర్వీస్ ఏర్పాటు చేశారు. పాతపాళ్యం గ్రామానికి అనంతపురం నుంచి ప్రతి రోజు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఇవాళ గ్రామానికి వెళ్లిన బస్సుకు గ్రామస్తులు అలంకరించి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతూ బస్సులో ప్రయాణించారు. ఎమ్మెల్యే సునీతతో పాటు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఆర్.ఎంతో కలిసి గ్రామానికి వెళ్లి బస్సు సర్వీస్‌ని ప్రారంభించారు. అలాగే ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ.. ప్రయాణికులతో మాట్లాడారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు, నాగరాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ప్రజలకు కష్టం ఉందంటే ప్రభుత్వం వెంటనే స్పందిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సు లేక ఇబ్బంది పడుతున్న విషయం తమకు తెలియగానే.. వెంటనే సర్వీసులు ఏర్పాటు చేశారని, ఇందుకు పూల నాగరాజుకు, ఆర్.ఎంకు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలి యజేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు, దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించార న్నారు. దీనిపై మహిళల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాకుండా ప్రజల సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

బస్సును అలంకరించిన దృశ్యం

బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, పూల నాగరాజు

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారిణి ఎంపిక...!

ధర్మవరం, మే 20, ప్రభాతవార్త

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని, రామచంద్రాపురంలో ఈనెల 1వతేదీ నుండి 4వతేదీ వరకు జరిగిన అంతర్ జిల్లాల బాస్కెట్బాల్ పోటీలలో ధర్మవరం క్రీడాకారిణి కిరణ్మయి ప్రతిభకనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడిజిల్లా బాస్కెట్బాల్అసోసియేషన్ అసోషియేట్ సెక్రటరీ శెట్టిపిజయచంద్రారెడ్డి తెలిపారు. ఈ క్రీడాకారిణి ఈనెల 22 నుంచి 28వరకు పాండిచ్చేరి రాష్ట్రంలో జరిగే 76వ నేషనల్ జూనియర్ బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. దీంతో ఈ క్రీడాకారిణిని శెట్టిపి జయచంద్రారెడ్డితోపాటు ధర్మాంబ బాస్కె ట్బాల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి. కార్య దర్శి వాయల్పాడు హిదయతుల్లాలుబుధవారం స్థానిక ప్రభుత్వబాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో అభినందించారు. జాతీయస్థాయిలో కూడా రాణించి ధర్మవరంకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

కిరణ్మయి

కాల సముద్రంలో శానిటేషన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

కదిరి, మే 20 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలం కాలసముద్రం పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. నడిమిపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ, తడిపొడి చెత్త విభజన, ప్లాస్టిక్ సేకరణ తదితర శానిటేషన్ కార్యక్రమాలను ఆయన స్వయంగా గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ రథం ద్వారా గృహాల్లోని ప్లాస్టిక్, ఇనుము, గాజు, అట్టలు వంటి వ్య ర్థాలను విక్రయించి, అందుకు ప్రతిగా నిత్యావసర వస్తువు లను పొందుతు న్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ ఈ ప్రక్రియపై సంతృప్తి వ్య క్తం చేశా రు. అనంతరం స్వచ్ఛ పథంలో భాగంగా రోడ్లకు ఇరువై పులా ఉన్న వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో డి.ఎల్.డి.ఓ వెంకటరత్నం, ఎం.పి.డి.ఓ పోలప్ప, తహసీల్దార్ రెడ్డి శేఖర్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఇబ్రహీం, పి.డి.ఓ మస్తాన్, స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్ పనులను గురించి అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

యువతి, యువకులు నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలి

- జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ - ప్రభుత్వం ఇచ్చే నైపుణ్య శిక్షణను సద్వినియోగంచేసుకోవాలి - ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మే 20 ప్రభాతవార్త

యువతి యువకులు నైపుణ్యాలు పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్టీ, ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ను జిల్లా కలెక్టర్ ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు సందర్శించారు. ఇందులో భాగంగా ప్రధా న మంత్రి కౌశల్ వికాస్ యోజన ప్రోగ్రామ్‌లో సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతి, యువకులతో వారు మాట్లాడారు. స్కిల్ హబ లో ఎటువంటి నైపుణ్య అభివృద్ధి జరుగుతున్నాయి, వాటికి కావాల్సిన ఇన్‌ఫ్రాక్షర్‌ను పరిశీలించడం జరిగింది. స్కిల్ హబ్‌లో ఇప్పటి వరకు జరిగిన శిక్షణలో ఏఐ రంగంలో శిక్షణ ఇచ్చారు.

ఉపాది అవకాశాలు పరిశీలించి యువతకు ఉపయోగపడే విధంగా ఫ్యూచర్ స్కిల్ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారికి ఆదేశించారు. శిక్షణ అనం తరం మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని, అదే విధంగా యువకులకు ప్రస్తు తం ఉన్నటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వివిధ రకాల సాఫ్ట్‌వేర్ కోర్సులపై శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ అవకాశాలను ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసినటు వంటి స్కిల్ హబ్‌ను శిక్షణ పొందేలా యువతి యువకులను ప్రేరేపించి వారిలో ఉన్న నైపుణ్యా లను పెంపొందించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చేయాలని సూచించారు. అనంతరం శిక్షణ తీసుకున్న యువతి యు వకులకు శిక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత, సిబ్బంది పాల్గొన్నారు.

స్కిల్ హాబ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 20 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గం వ్యా ప్తంగా పలువురికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం తాడపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 17 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన 31,51,599 రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందచేశారు. సిఎంఆర్ఎఫ్ నిధి ద్వారా చెక్కులు అందడం తో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు తాడిపత్రి నియోజ కవర్గం వ్యాప్తంగా 562 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూ రైన 4,44,98,960 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పంపిణీ చేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

విద్యుత్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసి సిబ్బందితో నిర్వహించాలి

-ఏపిపిటిడి (ఆర్టీసి) నేషనల్ మజ్దూర్ యూనియన్

డిపో ఎదుట 'డిమాండ్స్ డే' పేరుతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎంయూ నాయకులు

అనంతపురం మే20 ప్రభాతవార్త

విద్యుత్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసి సిబ్బంది ద్వారానే నిర్వహణ కొనసాగించా లని ఏపిపిటిడి (ఆర్టీసి) నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేసింది. యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా బుధవారం స్థానిక డిపో ఎదుట డిపో అధ్యక్షులు ఆర్.ఎన్.రెడ్డి అధ్యర్యంలో 'డిమాండ్స్ డే' పేరుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మానికి కడప జోనల్ సంయుక్త కార్యదర్శి డి.ఎన్.రెడ్డి, జిల్లా అధ్యక్షులు ముద్దుపాటి లక్ష్మీనారాయణ, చైర్మన్ వి.సూరిబాబు, గ్యారేజి అధ్యక్షులు బి.శ్రీనివాసులు, డిపో నాయకులు సి.నారాయణస్వామి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బస్సుల పేరుతో ప్రవే టు వ్యక్తులకు అప్పగించే నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తు న్నా మని, ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసి సిబ్బంది ద్వారానే తిప్పాలని డిమాం డ్ చేశారు. స్త్రీ శక్తి బస్సుల్లో జిరో టికెట్లు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి, మిగిలిన ప్రయాణికులకు టికెట్లు ఇచ్చ విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మాదిరిగా ఆర్టీసి సిబ్బందికి పాత వైద్య విధానా న్ని అమలు చేయాలని, ఆర్టీసిలో కొత్తగా రెగ్యులర్ ప్రాతిపదికన సిబ్బందిని నియమిం చాలని, రద్దీకి అనుగుణంగా నూతన బస్సులు కొనుగోలు చేయా లని, పిఆర్సి కమిటిని నియమించి ఐఆర్‌ను తక్షణం ప్రకటించాలన్నారు. అలాగే పెండింగ్‌లో వున్న 4 డిఏలను, అరియర్స్, లీవ్ ఎన్ క్యాష్ మెంట ఇవ్వాల ని, పదవీ విరమణ పొంది, మృతి చెందిన సిబ్బందికి వెంటనే సెటిల్‌మెంట చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిసరన కార్యక్రమంలో డిపో కమిటి సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

కదిరి, మే 20 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలం నడింపల్లి గ్రామం వద్ద జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ బుధవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. వారికి అందుతున్న వేతనాలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిబంధనల ప్రకారం కూలీలందరికీ పనులు కల్పిం చడంతో పాటు ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ వెంకటరత్నం, ఎం.పి.డి.ఓ పోలప్ప, తహసీల్దార్ రెడ్డి శేఖర్, డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఇబ్రహీం, పి.డి.ఓ మస్తాన్, స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లా డుతున్న జిల్లా కలెక్టర్

ఉపాధి హామీ పనులను చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ వినతి

బుక్కరాయసముద్రం మే 20 ప్రభాతవార్త బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దండువారిపల్లి గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని తాగునీరు కొరకు గ్రామం చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పొలాల్లోకి పోయి తాగునీరు తీసుకొస్తున్నారు. తాగునీరు సమస్యలను పరిష్కరించాలని సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి ఆధ్వర్యంలో బుదవారం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ దాసరి సునీతకు వినతి పత్రం అందజేవారు. తాగునీరుకొరకు ప్రజలతోపాటు మూగజీవాలు పశువులు, గొర్రెలు, మేకలు ఇబ్బందులు పడుతున్నాయి, తాగునీరు సమస్య తీర్చాలని వివరించారు. అనంతరం ఎంపీపీ దాసరి సునీత మాట్లుడుతూ మండల గ్రాంట్‌తో త్వొరలోనే తాగునీటి సమస్యతీరుస్తామన్నారు. ప్రస్తుతం గ్రామానికి ట్యాంకర్లతో నీరు సరఫరాచేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ నాయకులు శ్రీనివాసులు, తిరుపతయ్య తదితిరులు పాల్గొన్నారు.